


రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు

తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 76 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 15 మార్చి 2024

# రాష్ట్ర బిజెపికి మరో షాక్

- సిఎం రేవంత్‌తో జితేందర్ రెడ్డి భేటీ
- కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎంపి ఆసక్తి
- బిజెపి టిక్కెట్ నిరాకరణతో పార్టీ మారేందుకు నిర్ణయం



**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాక్‌నిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డిని కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డిలు ఆయను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మహబూబ్ నగర్

వివరాలు 2లో

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక



- నేడు మల్కాజిగిరిలో రోడ్ షో..
- మల్కాజిగిరి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభ ఎన్నికలకు శంఖారావాన్ని పూరించనున్నారు. రేపో మాపో ఎన్నికల్ షెడ్యూల్ విడుదల కానుందన్న సంకేతాల నేపథ్యంలో.. మల్కాజ్ గిరిలో శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. మల్కాజ్ గిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించి.. మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోన్న బీజేపీ.. హైదరాబాద్ లో మల్కాజ్ గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సికింద్రాబాద్ సిట్టింగ్ స్థానం సహా మల్కాజ్ గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టింది కమలదళం. వరుసగా జాతీయ నేతలు తెలంగాణకు క్యూ కడుతున్నారు. రెండ్రోజుల క్రితం హోంమంత్రి అమిత్ షా నగరంలో పర్యటించగా.. 10 రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ రెండవసారి రాష్ట్రానికి వస్తుండటం గమనార్హం. నగర శివార్లలోని పటాన్ చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ ఇటీవలే పాల్గొన్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్ షో లు నిర్వహిస్తోంది. శుక్రవారం మల్కాజ్ గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనుంది. ఈ రోడ్ షో లో ప్రధాని

వివరాలు 2లో

## తెలంగాణలో ముగ్గురు ఐఎఎస్ బదిలీ




**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురిలో ఇద్దరు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు రాగా.. ఒకరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరీగా శివలింగయ్య నియమితులయ్యారు. గతంలో జనగామ కలెక్టర్‌గా ఉన్న ఆయన బదిలీలో భాగంగా జీఏడీలో రిపోర్ట్ చేశారు. అలాగే వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీని వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత ర్వులు జారీ అయ్యారు. వీరితో పాటు బీసీవెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్న మల్లయ్య బట్టు.. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ఎండీగా నియమితులయ్యారు.

# ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

- కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రేపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి.

వివరాలు 2లో

# నేటి నుంచి టిజి అమలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హనుమకొండ,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు పొన్నం. ఎలాంటి భారం లేకుండా ఆర్టీసీ నడుస్తోందన్నారు. టీఎస్ ఆర్టీసిని బలోపేతం చేసి..త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.





# సిఏఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి
- విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా
- 370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారి విమర్శలు

**న్యూఢిల్లీ,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్టైక్స్‌, ఎయిర్ స్టైక్స్‌ను కూడా స్వార్థ

వివరాలు 2లో

# మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి

- ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు
- మరో రెండు ఎంపీ స్థానాలు ప్రకటించిన బీఆర్ఎస్



**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. తాజాగా.. మల్కాజిగిరి, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను అభ్యర్థులను వెల్లడించారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేయగా.. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు పేరును గులాబీ బీస్ ప్రకటించారు. ముఖ్య నేతలతో జరిపిన చర్చల అభ్యర్థులను ప్రకటించారు.తాజాగా ఇద్దరు అభ్యర్థుల ప్రకటనతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల జాబితా 11కి చేరింది. ఇంకా 6 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించాల్సి ఉంది. కాగా, తొలి జాబితాలో బీఆర్ఎస్.. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్–మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఖరారు చేసింది. అటు.. చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్ నుంచి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు అవకాశం ఇచ్చారు.

# రాష్ట్ర బిజెపికి మరో షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ సీటును బీజేపీ హైకమండ్.. డీకె అరుణకు కేటాయించడంతో జితేందర్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు.. కేసీఆర్ కు షాకిస్తూ ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. మరోవైపు, బీజేపీ.. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలువురు బలమైన బీఆర్ఎస్ అభ్యర్థులను పార్టీలో చేర్చుకుని ఎంపీ టికెట్లను కేటాయించింది. ఈ క్రమంలో మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డికి టిక్కెట్ నిరాకరించారు. మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నించారు. ఒకరిని అసెంబ్లీకి పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సివ్వాలని నిర్ణయించు కున్నారు. వరుసగా రెండోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గందరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు. ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. చర్చలు కొలిక్కి రావడంతోనే రేవంత్ రెడ్డితో జితేందర్ రెడ్డి భేటీ అయ్యారని తెలుస్తోంది. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి లేరు. పలు పేర్లు పరిశీలనలో వచ్చినప్పటికీ అంత బలమైన నేతలుగా ప్రచారంలోకి రాలేదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే , నాగర్ కర్నూలు నేత మర్రి జనార్థన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపారు. అయితే.. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ప్రత్యామ్నాయంగా జితేందర్ రెడ్డిని ఒప్పించినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ తరపున శంభీపూర్ రాజు పోటీ చేయనున్నారు. జితేందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి అయితే.. మల్కాజిగిరిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా పోరు సాగే అవకాశం ఉంది.

# తెలంగాణకు ప్రధాని మోదీ రాక

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్రమోదీ పదేళ్లలో జరిగిన పాలన, కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు, సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. మార్చి 15న మల్కాజ్ గిరిలో జరగనున్న సభలో ప్రధాని పాల్గొననున్నారు. మీర్జాల్ గూడ నుంచి మల్కాజ్ గిరి క్రాస్ రోడ్డు వరకూ 5 కిలోమీటర్ల మేర పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో ఎయిర్ క్రాఫ్ట్ లను ఎగురవేసేందుకు అనుమతి లేదని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188, 121, 121(ఏ), 287, 336, 337, 338 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్ విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

# సిఏఏను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుం టారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

# ఎన్నికల వేళ వాహనదారులకు శుభవార్త!!

## - పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే యోచనలో కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సార్వత్రిక ఎన్నికల వేళ వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే యోచనలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.2లు తగ్గే అవకాశం ఉన్నట్లు కేంద్ర వర్గాల నుంచి సమాచారం అందుతోంది. మరికాసేపట్లో కేంద్రం అధికారికంగా ప్రకటించనుంది. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలిచేందుకు మోడీ సర్కార్ వ్యూహాలు రచిస్తోంది. ఇందులో భాగంగానే ఆయా వర్గాలకు కేంద్రం తాయిలాలు ప్రకటిస్తోంది. ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ ధరను రూ.100కి తగ్గించింది. అనంతరం పౌరసత్వ సవరణ చట్టానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ముస్లిమేతరులకు భారతదేశ పౌరసత్వం అనుగ్రహించింది. 2014కు ముందు వచ్చిన ముస్లిమేతరులు ఎవరైనా సరే ఎలాంటి పత్రాలు లేకుండా పౌరసత్వం ఇవ్వనుంది. ఇప్పుడు తాజాగా వాహనదారులను దృష్టిలో పెట్టుకుని పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. గత కొద్ది రోజులుగా లీటర్ పెట్రోల్ రూ.110లకు విక్రయిస్తున్నారు. చాలా రోజుల నుంచి ఈ ధరలు దిగడం లేదు. ఎన్నికల వేళ వాహనదారులకు కొంచెం ఉపశమనం కలిగేలా లీటర్‌పై రూ.2లు తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది. ఇదిలా ఉంటే శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను కూడా ఎన్నికల సంఘం బట్టబయలు చేసింది. వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. గురువారం కొత్త ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌బీర్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ నియామకం జరిగింది. మరోవైపు ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ.. కొత్త పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ఇక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఇప్పటికే బీజేపీ ప్రకటించింది. తొలి జాబితాలో 195 మంది, రెండో జాబితాలో 72 మందిని బీజేపీ వెల్లడించింది. ఇక మూడో జాబితాపై కూడా కసరత్తు పూర్తయినట్లు సమాచారం. త్వరలోనే విడుదల చేయనున్నారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

## - నివాళి అర్పించిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు మాజీ శాసనసభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో ఉన్న పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత కొన్నాళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎండోక్రైనాలజిస్ట్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని వడ్డేకొత్తపల్లి. 1974 లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆయన 1984లో డీఎం పట్టా అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉద్యోగం ప్రారంభించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఎండోక్రైనాలజీ విభాగం అధిపతిగా 1999లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వివిధ హోదాల్లో కొనసాగి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 8 పరిశోధన పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ వైద్యుల సొసైటీల్లో సభ్యుడిగా ఉన్న ఆయనకు 2014లో ఎండోక్రైనాలజీ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, 2016లో డయాబెటిక్ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి. సుధాకర్‌రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఏపీలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. యతిరాజారావు మంత్రిగా కూడా పనిచేశారు. 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు అంచనాల కమిటీ సభ్యుడిగా, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా వ్యవహరించారు. గత ఆగస్టు 14న ఆయనను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నాటి సీఎం కేసీఆర్ నియమించారు.

# రాష్ట్రపతి ముర్ముకు చేరిన జమిలి వివరాలు

## - 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్

## - 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ

## - రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్



**న్యూఢిల్లీ,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి దంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.

# వటపత్రశాయిగా దర్శనమిచ్చిన స్వామి

**యాదాద్రిభువనగిరి,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం వట పత్రశాయి అలంకార సేవలో లక్ష్మీనరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 7.00 గంట లకు హంస వాహన అలంకార సేవ కొనసాగనున్నది. కాగా, ఆలయ మహా ఉద్ఘాటన తర్వాత రెండోసారి బ్రహోత్సవాలు జరుగుతుండగా, ఈ నెల 21 వేడుకలు కొనసాగనున్నాయి.

# రుద్రూరు ఎటిఎంలో చోరీ

## - 25 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

**నిజామాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో భారీ చోరీ జరిగింది. బస్టాండ్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు.. రూ.25 లక్షలు దోచుకెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బొలెరో వాహనంలో వచ్చిన నలుగురు దుండగులు.. ముసుగులు ధరించి వచ్చారు. తమ ఫుటేజ్ రికార్డు కాకుండా ఇరువైపులా ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేశారు. అనంతరం ఏటీఎంను ధ్వంసం చేసి రూ.25 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. మెషిన్ విడిభాగాలను బయట పడేశారు. సమాచారం అందుకున్న రుద్రూర్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు. ఈ చోరీపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రూప్-1 దరఖాస్తుల గడువు పొడిగింపు

## - మరో రెండు రోజులు పొడిగిస్తూ టీఎస్పీఎస్సీ ఈ నిర్ణయం

**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రూప్-1 దరఖాస్తుల గడువును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పొడిగించింది. మరో రెండురోజుల పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులకు గురువారం చివరి రోజు కాగా.. శనివారం సాయంత్రం 5 గంటల వరకు పొడిగించింది. చివరిరోజు టీఎస్పీఎస్సీ సర్వర్ పనిచేయకపోవడంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందారు. ఈ క్రమంలో.. టీఎస్పీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే.. ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. కాగా.. బుధవారం వరకు 2.7 లక్షలకు పైగా దరఖాస్తులు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం 5గంటలకు గడువు ముగియడంతో.. మరో రెండ్రోజుల పాటు పొడిగిస్తున్నట్టు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని వారు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21న జరుగనుంది.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను..

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక ప్రకటనచేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని తెలిపారు. ఇదిలా ఉంటే.. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. ఐదేళ్లు బీఆర్ఎస్ ను వదిలేది లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం తన వయసు 71 సంవత్సరాలని.. ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. ఈ ఐదేళ్లు ప్రజా సేవ చేసి, రాజకీయాల నుంచి వైదొలుగుతానని మల్లారెడ్డి తెలిపారు.

# జోగులాంబ ఆలయంలో బిఆర్ఎస్ నేతల పూజలు

**జోగులాంబ గద్వాల,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** అలంపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గురువారం దర్శించు కున్నారు. అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వారిని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కమ్మ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు

## - సిఎం రేవంత్‌కు మాజీమంత్రి మండవ లేఖ

**హైదరాబాద్,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు లేఖ రాశారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన అన్ని కులాల సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. కమ్మవారు చట్టపరంగా అగ్రవర్ణమే అయినా.. ఆ కులంలో మెజారిటీ ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారన్నారు. అగ్రవర్ణమైన కమ్మవారిలో కూడా ఆర్థికంగా వెనుకబడి, పూటగడవని వారు ఎందరో ఉన్నారని తెలిపారు. పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక.. మెరిట్ ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే చదువులు ఆపేస్తున్న పరిస్థితి ఉంద న్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక, స్వయం ఉపాధికి ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బందులు పడుతున్న వాళ్లు ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యం పేద కమ్మ వారిని ఆదుకునేందుకు మిగతా కులాల మాదిరిగానే 'కమ్మ సంక్షేమ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని కోరారు.

# మెదడు వాపు వ్యాధి మళ్లీ ప్రబలుతోంది

- సరైన సమయంలో వైద్యం అందించకపోతే ప్రమాదం
- యశోద ఆసుపత్రిలో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు
- యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి



**హనుమకొండ, మార్చి14 (పిసిడబ్ల్యూ న్యూస్):**మెదడువాపు వ్యాధి మళ్ళీ ప్రబలుతోంది. ఈ వ్యాధికి సరైన సమయంలో గుర్తించి వైద్యం అందించటం ద్వారా రోగికి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడవచ్చు. అని యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మాట్లాడుతూ డాక్టర్ జి. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. తద్వారా వైరస్ సోకిన ప్రాంతమంతా బాగా వాయడంతో పాటు కొన్ని సందర్భాల్లో ఈ వాపు వెన్నెముకకు కూడా పాకవచ్చని ఆయన తెలిపారు. వైద్య పరిభాషలో మెనింజో ఎన్ సెఫిలిటిస్ అని పిలిచే ఈ జబ్బును సామాన్య భాషలో మెదడువాపుగా వ్యవహరిస్తారు. తలనొప్పి, మెడ కొయ్యబారడం మెడనొప్పి, జ్వరం, నిస్త్రాణ, ముక్కుకారడం, వాంతులు కావడం, కండరాల బలహీనత, మాట్లాడడానికి ఇబ్బంది, కాంతిని సహించలేకపోవడం, సరిగా ఆలోచించలేకపోవడం, మాట్లాడలేకపోవడం, విచిత్రంగా ప్రవర్తించడం లాంటివి మెదడువాపు వ్యాధి సోకిన వారికి సాధారణంగా కనిపించే లక్షణాలు అని అన్నారు. మెదడు వ్యాపు వ్యాధిని సరైన సమయంలో గుర్తించి వైద్యం అందించకపోతే రోగి ప్రాణాలకే ప్రమాదం అని ఆయన తెలిపారు. జ్వరం, తలనొప్పి, నిరంతరాయంగా ముక్కు కారడం, తుమ్ములు లక్షణాలతో ఉన్న ఓ యువకుడిని హైదరాబాద్, మలక్ పేట యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు. బయట మరో ఆసుపత్రిలో చికిత్స చేసిన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో ఈ యువకుడిని అతని బంధువులు యశోదా ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఆ యువకుడికి శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో ముందుగా అతనికి ఆక్సిజెన్ అందించడం జరిగింది. అప్పటివరకూ జరిగిన చికిత్సను, వైద్య పరీక్షల రిపోర్టులను పరిశీలించిన యశోదా వైద్య బృందం అతనికి ఉన్న సమస్యను వైరల్ మెనింజ్ సిఫలిటిస్ గా గుర్తించి దానికి తగిన చికిత్సను అందించడం జరిగింది. ఈ కేసులో రోగికి క్యాల్సిఫైడ్ గ్రాన్యులోమా ఉండడం దాని చుట్టూ వాచి ఉండడం మరో క్లిష్టతరమైన అంశం. బ్రెయిన్ ఇమేజింగ్ ద్వారా యశోదా వైద్య బృందం ఈ సమస్యను సకాలంలో గుర్తించగలగడం వల్ల మెదడు వాపుతో పాటుగా ఈ సమస్యకు కూడా సమాంతరంగా చికిత్స చెయ్యడం జరిగింది. యాంటీపెలిప్టిక్స్ ఇవ్వడంతో రోగికి తుమ్ములు ఆగాయి. ఈ విధంగా సకాలంలో సరైన చికిత్సను అందించడంవల్ల రోగి మెల్లగా కోలుకుని స్పృహలోకి వచ్చాడు అని తెలిపారు. నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు, యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# దళిత క్రైస్తవురాలు బొడ్డు సునీతకి కాంగ్రెస్ వరంగల్ లోకసభ టికెట్ కేటాయించాలి

- దళిత క్రైస్తవురాలు జన్ను వందన



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత కి ఇవ్వాలని గురువారం నాడు బాలసముద్రం హయగ్రీవ చారి గ్రౌండ్ సమీపము లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవురాలు జన్ను వందన మాట్లాడుతూ.. బొడ్డు సునీత ఎన్నో సంవత్సరాల నుండి క్రైస్తవుల పక్షాన నిలబడి,అనేక పోరాటాలలో భాగస్వామ్యం అయ్యి ప్రజల మన్ననలు పొందరూ,అంతే కాకుండా శిథిల వ్యవస్థలో ఉన్న చర్చలకు వారు వారి యొక్క సొంత డబ్బులతో ఎన్నో చర్చిలకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు, దళిత క్రైస్తవులకు చర్చిలు కావాలని అడిగినా వారికి వారు ముందుడి సహకరించేవారని, నిరుపేదలకు వారు నిత్యం దుప్పట్లు పంపిణీ చేసేవారు, దళిత క్రైస్తవులకు దళిత నాయకురాలు కావాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు,వరంగల్ పార్లమెంట్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో ఇటీవల పాస్టర్స్, క్రైస్తవులు ఆధ్వర్యంలో సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,దళిత క్రైస్తవులు చాలా నిరాశగా ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సీటు దళిత క్రైస్తవులకు కేటాయించాలని వారు డిమాండ్ చేసారు. మా యొక్క పూర్తి మద్దతు బొడ్డు సునీత కి ఉంటుందని వారు స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దళిత క్రైస్తవులకు టికెట్ కేటాయిస్తే దళిత క్రైస్తవులు అందరం ఏకమై ఎంతో ఉత్సాహంతో పని చేస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మీద మాకు ఎంతో నమ్మకం ఉందని దళిత క్రైస్తవుల పట్ల మాకు న్యాయం చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. దళిత క్రైస్తవురాలు మానస,స్వరూప, రమ్య,పావని,రజిత,సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ 57 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. హన్మకొండ జిల్లా 57వ డివిజన్ లో గాంధీ నగర్ నుండి.. అశోక కాలనీ వరకు రూ.7 లక్షల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని అన్నారు. వారు కేవలం ప్రచారాలు ఆర్భాటాలే తప్ప అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాద వ్, యువ నాయకులు ఖాదీల్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు తదితురాలు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా మోనో యాక్షన్ పోటీల ప్రదర్శన

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్లాస్టిక్ నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు పాటుపడాలని వరంగల్ జిల్లా డీఈవో వాసంతి అన్నారు. తెలంగాణ స్టేట్ నేషనల్ గ్రీన్ క్రాప్స్ వారు జిల్లా స్థాయి సైన్స్ డ్రామా మోనో యాక్షన్ పోటీలు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా డీఈవో వాసంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కాజీపేట నుండి పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాల పై ప్రదర్శన చేసి చూపించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా డీఈవో వాసంతి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకంపై అనర్థాలు ఎలా ఉంటాయి.. అనే వాటిపై విద్యార్థులు చక్కగా ప్రదర్శించారని, ప్లాస్టిక్ నిర్మూలనకై మనమంతా కృషి చేయాలని, భవిష్యత్తు తరాల వారికి ప్లాస్టిక్ లేని, పర్యావరణాన్ని అందిద్దామని వారన్నారు. అదేవిధంగా విద్యార్థుల ప్రతిభను మెచ్చుకొని సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ప్రిన్సిపల్ శిరీష, గైడ్ టీచర్ విజయ్, విద్యార్థులు శృతి, నిస్సి, మోక్ష, మన్విత్, రుత్విక్ తేజ పాల్గొన్నారు.






## మహిళలకు వరంగల్ లోకసభ టికెట్‌ను కేటాయించాలి

-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి




**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మహిళలకు 33% తమాషా ప్రకారం మహిళలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల బిక్షపతి అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 33% మహిళలకు చట్ట సబలల్లో రిజర్వేషన్ కల్పిస్తా అని ప్రియాంక గాంధీ మాట ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న తరుణంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ మహిళా లోకానికి కేటాయించి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎఐసిసి, టి పిసిసి పెద్దలను ఈ సందర్భంగా వారు కోరారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ కూడ మహిళా అభ్యర్థిని కేటాయించిన సందర్భంగా కాంగ్రెస్ కూడ దళిత మహిళా అభ్యర్థి కి టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముధంగి రఘు, జిల్లా నాయకులు రాజు, మహిళలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్(ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్కూల్) విద్యార్థులు ఎన్నో బహుమతులు గెలుచుకొని తమ ప్రభంజనాన్ని సృష్టించారు. ఐదుగురు విద్యార్థులు టాబు, స్మార్ట్ వాచ్ లు, 41 కన్సోలేషన్ బహుమతులతో పాటు 6 స్పెషల్ ప్రైజులు గెలుచుకోవడం జరిగింది. షేక్ హయ్యుబ్ ఫస్ట్ ప్రైజ్ విజేత లెనోవా టాబ్, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ గెలుచుకున్నాడు. ముగ్గురు విద్యార్థులు 3 హ్యాండ్ వాచ్ లు, గోల్డ్ మెడల్స్ , సర్టిఫికెట్స్, ఒకరు రెడ్ బోల్ బ్యాక్ బ్యాగ్ ను గెలుచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ... విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఈ టాలెంట్ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. శ్రీ చైతన్య కరికులంతో విద్యార్థులు అనేక బహుమతులు గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, డీన్, సి ఇంచార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐనవోలు డీసీసీబీ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో డీసీసీబీ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ని గురువారం డిసిసిబి బ్యాంక్ ఛైర్మన్ మర్రేని రవీందర్ రావుతో.. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ వైస్ చైర్మన్, బ్యాంక్ డైరెక్టర్స్, బ్యాంక్ సిబ్బంది తో పాటు ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, ఎంపీపీ, ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



PCW తెలుగు దినపత్రిక

శుక్రవారం 15 మార్చి 2024

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల బహుకరణ

**- బుర్ర దేవేందర్ గౌడ్**



**నడికూడ, మార్చి14 (పిసిడబ్ల్యూ న్యూస్):**నడికూడ మండలంలోని సర్వపురం గ్రామంలో భోగి శ్రీలత శ్రీనివాస్ ల వివాహ దినోత్సవ సందర్భంగా నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి మలహలరావు ఆధ్వర్యంలో నడికుడ మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు మరియు ఫ్రూట్స్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుర్ల రాజేందర్, భోగి చెన్నయ్య,దండు సాంబయ్య మరియు భోగి సుమన్,పాఠశాల హెడ్మాస్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నతూడి లచ్చన్న



**గంగాధర,మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన యువకుడు గీకుర్ శ్రీకాంత్ (రాజయ్య) గత కొన్నిరోజుల నుంచి అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని మెడికవర్ హాస్పిటల్లో అడ్మిట్ అవ్వడంతో ఆ గ్రామానికి చెందిన యువసేన సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న తూడి లచ్చయ్య వారి ఇంటికి స్వయంగా వెళ్లి వారి కుటుంబానికి భరోసనిచ్చి 10000/- ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.

## పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన తోడి లచ్చన్న



**గంగాధర,మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరి శ్రీనివాస్ గారి సతీమణి బైరి మానస కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్ పై వెళుతుండగా జారీ క్రింద పడడంతో తలకు తీవ్రగాయాలు అయ్యి సర్జరీ చెయ్యడం జరిగింది. ఇట్టి విషయం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టి ఎల్ యువసేన సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న తూడి లచ్చయ్య గారి ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 10000/-ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.

## పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల గ్లాసుల అందజేత..

**నడికుడ, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ):**మండలంలోని సర్వపురం గ్రామంలో భోగి శ్రీలత శ్రీనివాస్ దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మలహలరావు, ఆధ్వర్యంలో నడికుడ మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు మరియు ఫ్రూట్స్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థినిలు మరియు రాజేందర్, భోగి చెన్నయ్య,దండు సాంబయ్య, భోగి సుమన్, పాల్గొన్నారు.




## గుడిసేవాసుల కాలనీలో ఎర్రజెండ ఎగరవేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి




**కురవి,మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఉపాధి సాధన కోసం నిజాయితీగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అన్నారు.కురవి శివారులో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసుల కాలనీలో ఎర్రజెండా ఎగురవేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు దక్కలేదని ,ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు నూతన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, నిరుద్యోగిత 24% అయిందని, వికసిత భారత్ పేరుతో దేశంలో పేద, మధ్య తరగతి వారిపై పన్నులు మోపి కార్పొరేట్లకు సంపద దోచిపెడుతున్నారని ,ప్రపంచ కుబేరులలో భారత్ కుబేరుల సంఖ్య పెరిగిపోతుందని, దేశంలో పేదరికం అంతకంతకు పెరుగుతుందని, మత విద్వేష రాజకీయాలతో పాలన సాగిస్తూ ప్రజలను మాయ చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మాజీ శాసనసభ్యుని పార్థివ దేహానికి పూలమాల సమర్పించిన పాలకుర్తి ఎమ్మెల్యే



**తొర్రూర్, మార్చి 14,(పిసీ డబ్ల్యూ న్యూస్):** చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నిదురుగోమ్ముల సుధాకర్ రావు మృతి అత్యంత బాధాకరమని వారి మృతి పాలకుర్తి నియోజకవర్గం తీరని లోటని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. పెద్ద వంగర మండలం వద్దే కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ శాసనసభ్యులు అందరికీ సుపరిచితమే. అనారోగ్యంతో మృతి చెందగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పారామర్శించారు.ఎక్కడ ఉన్న వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటపాలకుర్తి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

### అనారోగ్యంతో మృతి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి




**ఆత్మకూరు, మార్చి14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బయ్య వెంకటయ్య( 88), ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు అట్టి కుటుంబాన్ని గురువారం పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు పరామర్శించి వారికి భరోసా కల్పించారు. వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి,ఈదునూరు రవీందర్ రెడ్డి,దామెర నల్లబెల్లి మండలాల అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, రాష్ట్ర నాయకులు రాఘవరెడ్డి, మాలకొండల్ రెడ్డి,భాను ప్రసాద్లు ఉన్నారు.

## బయ్యారం కోదండ రాముడు నూతన కమిటీ ఎన్నిక

**- కులాలకతీతంగా రామాలయ అభివృద్ధి.**

**- ఇకనైనా రాములోరి గుడికి కళ వస్తుందా..**

**- ఎండోమెంట్ క్రింద రామాలయం**

**బయ్యారం,14(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం లో నూతన కమిటీని గ్రామ ప్రజలు ఎన్నుకున్నారు. గతంలో రాములోరు దీప ధూపాలు నోచుకోలేదు. ఈ తరుణంలో ఈ రామాలయం ఎండోమెంట్ కిందకు వెళ్ళింది. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుండి గడిచిన మూడు నెలలకు దీప ధూపాల కింద అర్చకులకు నెలకు పదివేల చొప్పున 30000 జమ చేయడం జరిగింది. ఈ తరుణంలో రామాలయ అభివృద్ధికి గాను ప్రజలు నూతన కమిటీని ఎన్నుకొని ఆలయ అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆశిస్తూ కమిటీని ప్రకటించింది. ముఖ్యఅతిథిగా టీ.వీ పుల్లంరాజు, అధ్యక్షులుగా గాదే కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొల్లా వెంకటేశ్వరరావు,ఉపా అధ్యక్షులుగా వేమి యాకూబ్ రెడ్డి , తిరుమల మధుసూదన్ రెడ్డి, పగడాల శ్రీనివాసు, ఎల్లావుల మల్లయ్య, కోశాధికారి వేమిశెట్టి కోటేశ్వరరావు,వై.ఎస్ రెడ్డి వీరితోపాటు పలువురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒక సారి గుడి కి కుంభాభిషేకం నిర్వహించాలి.ఈ క్రమంలో ఏప్రిల్ 17న, రాముల వారి కళ్యాణం తో పాటు గుడి కుంబాభిషేకం నిర్వహించడం జరుగుతుందని భక్తులు తమ వంతు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని నూతన కమిటీ గ్రామ ప్రజలను కోరింది.




## మారోజు వీరన్న మాట చట్టసభలకు బిసి బాట

**- వీరుడు కా. మారోజు వీరన్న స్ఫూర్తితో బిసి వాటా సాధిద్దాం - 170 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి కరివిరాల కొత్తగూడెం చేరిన బి.సి మహా పాదయాత్ర**



**సూర్యాపేట,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**కుల, వర్గ నిర్మూలన పోరాట యోధుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ ఆరంభకుడు, తెలంగాణ మహాసభ, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, సామాజికన్యాయ పోరాట పితామహుడు కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి లకు వాటా సాధిద్దామని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఈ నెల ఒకటిన మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభమైన మహా పాదయాత్ర 170 కిలోమీటర్లు పూర్తి చేసుకొని గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి మీదుగా మారోజు వీరన్న జన్మస్థలం కరవిరాల కొత్తగూడెం చేరుకొంది. వీరన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రకాల అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం ప్రాణ త్యాగం చేసిన మారోజు వీరన్న ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. తరతరాలుగా ఆధిపత్య వర్గాల అణచివేతకు గురై చెల్లాచెదురైన బి.సి సమాజాన్ని చైతన్యపరిచి ఐక్యం చేయడం కోసమే పండుగ సాయన్న ముదిరాజ్ నుండి సర్దార్ సర్వాయి పాపన్న వరకు 400 కిలోమీటర్ల మొదటి దశ పాదయాత్రను చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ బి.సి దండ యాత్ర ఖిలాశాపూర్ నుండి డిల్లీ లాల్ ఖిలా కొనసాగుతుందని అన్నారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల, అన్ని సంస్థలలోని బి.సి లు, ఇతర ప్రగతిశీల సంఘాలు ఈ ఉద్యమంలో కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలలో కీలకపాత్ర పోషిస్తూ ఓట్లు వేయించే రెండవ స్థాయి నాయకులుగా కొనసాగుతున్న బి.సి లు వారికి జరుగుతున్న అన్యాయాలను గుర్తించలేకపోతున్నారని, మహిళా బిల్లులో బి.సి కోటా లేకుండా, ఇబిసి రిజర్వేషన్ల వల్ల, క్రిమిలేయర్ వల్ల బి.సి లకు ఎంతో నష్టం జరుగుతుందని అన్నారు. బి.సి ల అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో వాటా ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ పాదయాత్ర బృందంలో జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, నాయకులు సింగారపు అరుణ, సూరారపు రమారెడ్డి, గడిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, చెన్న శ్రావణ్ కుమార్, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, పంతుల మల్లయ్య, ఆది సంజీవ పటేల్, చింతలగారి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర బృందానికి తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మట్టపెల్లి మల్లేష్ యాదవ్ డబ్బు వాయుద్యాలు, లంబాడీ కళాకారులతో తుంగతుర్తి క్రాస్ రోడ్ సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. మారోజు పాండు, మారోజు అంజన్న, మారోజు సృజన కుటుంబం సాధరంగా స్వాగతం పలికి పాదయాత్ర నాయకులకు భోజనం ఏర్పాటు చేసి విరామ వసతి కల్పించారు. వివిధ సంఘాల నాయకులు పత్తెపురం యాదగిరి, భువనగిరి లింగన్న, వెంకట్ యాదవ్, సర్గం మల్లన్న, ఎలగందుల మల్లేష్ నేతలు పాల్గొన్నారు.

## మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్

**- సిపిఎం అధ్వర్యంలో ఘనంగా కారల్ మార్క్స్ వర్ధంతి**




**గార్ల, 14(పిసిడబ్ల్యూ న్యూస్):** శతాబ్దాలుగా శ్రమ దోపిడీ కి గురౌతున్న కార్మిక వర్గానికి అండగా నిలిచి దోపిడీ పీడన లేని సమాజం కై తన జీవితాన్ని ధారపోసి మానవ జాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత మానవుడు కారల్ మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు.జర్మన్ శాస్త్రవేత్త,ఆర్థిక, సామాజిక శాస్త్రవేత్త,సోషలిస్ట్ విప్లవ కారుడు కారల్ మార్క్స్141వ, వర్ధంతి ని స్థానిక మంగపతిరావు భవనం లో సిపిఎం అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ అప్పటి వరకు వెనుకబడిన ఐరోపా ఖండంలో ఫ్యూడలిజంకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్త సమాజ నిర్మాణానికి బాటలు వేశాయని, పెట్టుబడి దారులు, భూస్వామ్య యుగంలోని అర్థబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న ఆధునిక మానవుడికి లాభం రూపంలో కొత్తరకం దోపిడీకి తెరలేచి దిక్కు తోచని స్థితిలో అనాటి ప్రజలు ఉన్నారని అన్నారు.ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉధృతమైన పోరాటాలను ప్రారంభించింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడే వేతనం,మెరుగైన పని పరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ,భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడంలో కారల్ మార్క్స్ రచనలు ఎంతో గాను ప్రభావితం చేశాయని చెప్పారు.చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ అంతిమంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే పిలుపుతో వ్రాయ బడిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి చెంది కార్మిక వర్గానికి వెలుగుబాట చూపిందని అన్నారు.కారల్ మార్క్స్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కార్మికులు ప్రవీణ్ కుమార్,బిక్షం, అంజయ్య, కోటయ్య, సాయి, శ్రీను, శ్యామ్,రాము,ఎల్లయ్య,రాజేష్, సంపత్, సర్వేష్,రామకృష్ణ, మల్లేశ్,నవీన్,వెంకటేష్లున్నారు.

## సైనిక్ పాఠశాల ప్రవేశాల్లో సీట్లు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు



D.RUTHWIKA | J.VYOM | N.NANDA KISHORE

**టేకుమట్ల, మార్చి14, (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా జనవరి 28న నిర్వహించిన సైనిక పాఠశాల ప్రవేశా పరీక్షలో టేకుమట్ల శాంతినికేతన్ పాఠశాలవిద్యార్థులు ముగ్గురు సైనిక పాఠశాలలో సీట్లు సాధించారు .జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన డి . రుత్విక,జే. వ్యోం,ఎన్. నందకిషోర్. జనవరి 28 2024 న నిర్వహించిన జాతీయ సైనిక్ స్కూల్ ప్రవేశాలలో సీట్లు సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరీష్ కుమార్ తెలిపారు. జిల్లాస్థాయిలో ఒకే పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు సైనిక్ పాఠశాలలో ప్రవేశం పొందడం గర్వంగా ఉందని పట్టణ ప్రాంతాలకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయి పాఠశాలలైన నవోదయ, సైనిక్ లలో ప్రతి సంవత్సరం సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయములో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్‌పై అవగాహన



**ఖమ్మం, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డీఎస్సీ , టిఆర్టి ఆశావహక్కులకు టెస్టులు నిర్వహించి టాప్ వచ్చిన అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడం జరిగింది . సిలబస్ ఆధారిత పుస్తకాలను ముద్రించి అభ్యర్థులకు ఖమ్మం లోనే తిరుమల మరియు ఇతర బుక్స్టాల్ నందు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు . పోటీపరీక్షలలో ప్రత్యేకంగా 2006 నుండి ఇప్పటి వరకు చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని అన్నారు . మూడవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి–లెవెల్ తొమ్మిదవ తరగతి నుండి పదోవ తరగతి స్కూల్ బుక్స్ ఆధారంగా రూపొందించడం జరిగిందని ,04-03-2024 తేదీన ప్రకటించిన సిలబస్ ప్రకారంగా రూపొందించిన ఏకైక పుస్తకామని అన్నారు . కాంపిటేషన్ ఎగ్జామ్స్ కావల్సిన మెలకువలు ఈజీ మెథడు పోటీ పరీక్షల్లో మరింత అవగాహన కల్పించారు . ప్రతి అభ్యర్థి అను పబ్లికేషన్స్ వారి ఆఫర్లు ఇస్తున్న ఈ పుస్తకాలను కొని ఎగ్జామ్ కి ప్రిపేర్ కావాల్సిందిగా డైరెక్టర్ మరియు ఎస్ జి టి అండ్ ఎస్ ఏ టాపర్ శివయ్య పొన్నగంటి కోరారు. ఈ ప్రోగ్రాంను లైబ్రరీ నాగన్న ఆధ్వర్యంలో జయప్రదం చేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఏలూరు శ్రీనివాసరావు

**- స్వాగతం పలికిన టీజీవో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి**



**ఖమ్మం, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఎక్కడినుండి అయితే బదిలీ చేశారో అక్కడికే వచ్చి ఎస్సి కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు చేపట్టిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కు గురువారం ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రిలు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఖమ్మంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఏలూరి శ్రీనివాసరావును బదిలీ వేటుతో బలవంతంగా బయటకు పంపించారని, మరల అదే స్థానంలో ఖమ్మంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఏలూరి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్, వల్లోజీ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ, ప్రసన్న కుమార్ మెడికల్ డిపార్ట్మెంట్ ఏవో శ్రీనివాసరావు, కృష్ణకుమారి, విజయ్ కుమార్, సాగర్, శారద, గోపి, బట్టు వెంకన్న, సాయికుమార్ తదితర గెజిటెడ్ అధికారులందరూ పాల్గొని ఏలూరి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టిఎన్జీవోస్ జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్టపింజర రామయ్య, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, ఆయుష్ డిపార్ట్మెంట్ రాష్ట్ర బాధ్యులు సగ్గుర్తి ప్రకాష్, రవిచంద్ర, తాళ్లూరి శ్రీకాంత్, కోణార్, జయపాల్, రుక్మారావు, చంద్రశేఖర్, శ్రీధర్, సింగ్, వినయ్ కుమార్, ప్రసన్న కుమార్, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది హనుమంతరావు, ఐసిడిఎస్ ఉద్యోగిని ఉద్యోగులు, ఐకెపి ఉద్యోగిని ఉద్యోగులు, జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ రాజేష్, మీరా సాహెబ్, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఔట్సోర్సింగ్ సంఘ నాయకులు వినోద్, శేషు, సంఘ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సైన్స్ ప్రయోగాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదమూడు లక్షల యాభై వేల సమగ్ర శిక్ష నిదుల ద్వారా నిర్మాణం చేపట్టే సైన్స్ ప్రయోగాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్దబెస్ట్ తెలుపుతూ పాఠశాలకు ప్రహరీ గోడ, వాష్ రూంల నిర్మాణం కోసం వచ్చే విద్యా సంవత్సర ప్రారంభంలో ఎస్డిఎఫ్ నిధులను మంజూరు చేస్తామని, తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని ప్రధానోపాధ్యాయులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వచ్చే విద్యా సంవత్సర ప్రారంభంలో దాతల సహకారంతో గాని, సిఎస్ఆర్ ఫండ్ నుంచి నిధులు సమకూర్చుతానని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థుల అల్పాహారం కోరకు లక్ష యాభై వేల రూపాయలను అందజేశారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తాహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ అంబటి వేణు కుమార్, ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య, గ్రామ ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ కోల రమేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు , కర్ర సత్యప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాపురాజు సలావుద్దీన్ కర్ణ శ్రీనివాస్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పొన్నం శ్రీనివాస్ గౌడ్, దుర్గం వెంకట సాయికృష్ణ, మానుపాటి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ గౌడ్, మడ్డి ఆంజనేయులు గౌడ్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ ఆఫీసర్లతో సమస్యలపై ముఖాముఖి: డైనమిక్ ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సమస్యల అభివృద్ధికై బలంగా నమ్మేది అధికారులనే అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ,వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య ఎదురు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులను రెండు కోట్ల, 14 లక్షల, 80 వేల రూపాయలను కేటాయించడం జరిగిందని అట్టి పనులను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్, లెజిస్లేటివ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం పై మంచి పేరు వస్తుందని అన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని పరిష్కార దిశగా ప్రయత్నించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంతటి వారినైనా అవసరమైతే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరోజు ఉచిత పరీక్షా శిబిరం ఏర్పాటు



**తొర్రూర్, మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ క్యాన్సర్ అవగాహన మరియు ఉచిత పరీక్షా శిబిరం 16వ తేదీ శనివారం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ,పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి హాజరు కానున్నారు. ఎంతోమంది క్యాన్సర్ తో బాధపడుతున్నారని అందరికీ ఉచితంగా క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు ,వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు, ఈ మెగా హెల్త్ క్యాంప్ గురించి అన్ని మండలాలలోని గ్రామాల వారిగా తెలియపరచాల్సిందిగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కోరారు. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ,రొమ్ము క్యాన్సర్ పై పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 10 గంటలనుండి ఈ శిబిరం ప్రారంభం కాన్నున్నది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలి






**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి అన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మన ఊరు మనబడి కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మార్పును తీసుకురావాలన్నారు. ఒక మండలాన్ని ఒక ఇంజనీరింగ్ శాఖ కు కేటాయించి సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకునేలా బాధ్యతలను అప్పగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 70 శాతం, స్థానిక టైలర్ల ద్వారా 30 శాతం కుట్టించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఆర్డిఓ నాగ పద్మజ, మైనార్టీ వెల్ఫేర్ డిడి శ్రీను, ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల, మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలలోని మెట్టుపల్లి, పెద్దకొమటిపల్లి, వెల్లంపల్లి సుబ్బక్క పల్లి, సోమనపల్లి, పెద్దంపల్లి, గర్మిళ్లపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఆరు గ్యారెంటీ ల పథకాల ప్రవేశపెట్టిందని వాటిని విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, టేకుమట్ల మండల జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి అధ్యక్షుడు కోటగిరి సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాహిత యాత్రలో బండి సంజయ్





**గంగాధర,మార్చి 14(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలం కోరెం నుంచి ప్రారంభమైన బండి సంజయ్ ప్రజాహిత యాత్ర గ్రామంలో కేంద్ర నిధులతో నిర్మించే గౌడ సంఘం కమ్యూనిటీ హల్ కు భూమి పూజ చేసిన బండి సంజయ్ బోయినపల్లి మండలంలో ముదిరాజు సంఘం నిర్మిస్తున్న పెద్దమ్మ టెంపుల్ కు 5 లక్షల కేంద్ర నిధులు మంజూరు చేసిన బండి సంజయ్ మరియు కార్యకర్తలు ప్రజలు

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై



**చిట్యాల,మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బోనగాల ఆశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై మాధవ్ గౌడ్ బదిలీ పై ఆసిఫాబాద్ వి ఆర్ కు వెళ్లారు. 2014 బ్యాచ్ కు చెందిన అశోక్ గతంలో రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామకిష్టపురం, భీమరాం, కౌటాల, తిర్యాల మ్యాడారాం పోలీస్ స్టేషన్ లలో ఎస్ఐ గా విధులు నిర్వర్తించి బదిలీపై మొగుళ్లపల్లి కి వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన.ఎస్ ఐ. మాట్లాడుతూ..మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు సహకరించాలని,శాంతి భద్రతల విషయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. అక్రమ మద్యం,అక్రమ ఇసుక రవాణా, చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కుల సంఘాలకు ఎంపీ నిధులు మంజూరు



**రామడుగు, మార్చి 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కమ్మరి కులానికి సంబంధించిన వారికి లక్ష యాభై వేల రూపాయల బోరు మంజూరు కుల సంఘ భవనానికి చేయడం జరిగింది. అదేవిధంగా గౌడ సంఘానికి లక్ష యాభై వేల రూపాయలు బోరు మంజూరు చేయడం జరిగింది. పద్మశాలి సంఘానికి మూడు లక్షల రూపాయలు మార్కండేయ ఆలయ అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగింది. యాదవ కుల సంఘ భవనానికి 1,50,000 బోరు మంజూరు అదేవిధంగా మూడో వార్డులో 1,50,000 బోరు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్ రామడుగు బిజెపి మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి. జిట్టవేణి అంజిబాబు కట్ట రవీందర్ రామడుగు శక్తి కేంద్రం ఇంచార్జ్ పురెల్లశ్రీకాంత్ గౌడ్ బిజెపి మండల చేనేత అధ్యక్షుడువేముల శ్రీనివాస్ బొజ్జ తిరుపతి నవీన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిడబ్ల్యుఎంసి కమిషనర్‌గా అశ్విని తానాజీ వాఖడే

**వరంగల్, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా ఐఎఎస్ అధికారి ప్రస్తుత వరంగల్ అదనపు కలెక్టర్‌గా ఉన్నటువంటి అశ్విని తానాజీ వాఖడే ను తెలంగాణ ప్రభుత్వం నియమించడంతో గురువారం సాయంత్రం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో ఆమె భాద్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా అశ్విని తానాజీ వాకడే బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. జి డబ్ల్యు ఎం సి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన వేముల మహేందర్ గౌడ్



**చిట్యాల, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖను గురువారం హైద్రాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో. మంత్రి గారిని .బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయమై మంత్రి కొండా సురేఖ.సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## పోషణ పక్షంలో అక్షరాభ్యాసంపై అవగాహన సమావేశం



**నడికూడ, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** మండల పరిధిలోని కౌకొండలోని అంగన్వాడి రెండవ కేంద్రంలో గురువారం పోషణ పక్షంలో అక్షరాభ్యాసం పై అవగాహన సమావేశం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ మేకల అరుణ తెలిపారు. పిల్లలకు పుట్టిన 6 నెలల తర్వాత అన్న ప్రసన్నం చేయాలని, అదేవిధంగా 2 సంవత్సరముల 11 నెలల తర్వాత అక్షరాభ్యాసం చేయాలని, పోషకాహార లోపాల్ని నివారించుట వారికి సంపూర్ణ ఆరోగ్య అభివృద్ధి కి పోషకాహార పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించడం కోసం పోషణ పక్షంలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించినట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలంతలు, పిల్లలు, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**సైబరాబాద్, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** అప్పుల బాధలు భరించలేక జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం, కూకట్పల్లి కపిల్ చిట్ ఫండ్స్ లో ప్రైవేటు జాబ్ కలెక్షన్ ఇన్చార్జిగా పనిచేస్తున్న అనగంటి శ్యాం కుమార్, వయసు 45 సంవత్సరాలు. ఇతను మార్చి 13వ తేదీ ఉదయం 11 గంటలకు అతని సోదరుడు అనగంటి శ్రీనివాస్, తన తల్లిదండ్రులు ఉంటున్న బహదూర్ పల్లి లోని ఇందిరమ్మ కాలనీకి వచ్చాడు. ఆ సమయంలో తల్లి, అతని సోదరుడు విధులకు వెళ్లారు. శ్యామ్ కుమార్ ఒంటరిగా ఇంట్లో ఉన్నాడు. అదే రోజు సాయంత్రం 6:30 గంటల సమయంలో అతని తల్లి డ్యూటీ నుండి ఇంటికి వచ్చి తలుపు కొట్టగా అతను స్పందించలేదు, ఇరుగుపొరుగువారి సహకారంతో తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా, శ్యామ్ కుమార్ చీరతో ఇంటి పైకప్పు కి ఉరివేసుకొని చనిపోయి కనిపించాడు. తీవ్ర అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది శ్యాం కుమార్ మానసిక వేదనకు గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని సోదరుడు అణగంటి శ్రీనివాస్ దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మెరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అన్ని చర్యలు

### - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పీసీడబ్ల్యు న్యూస్):** ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో రూ.9 కోట్ల ఏడు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎండాకాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. తాగునీటికి సంబంధించి ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గానికి 3.5 కోట్ల రూపాయలను కేటాయించారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన బాధ్యత అని అన్నారు. తనను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డుల జారీ త్వరలో జరగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు యువతను క్రీడల్లో ప్రోత్సహించే విధంగా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు





పేర్కొన్నారు. మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగేళ్ళ నగేష్, హనుమకొండ, హుస్నాబాద్ ఆర్డీవోలు వెంకటేష్, రామ్మూర్తి, జడ్పి సీఈవో విద్యాలత, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.భీమదేవరపల్లిలో.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సెప్టెంబర్– అక్టోబర్ లో సరైన వర్షాలు పడకపోవడంతో భూగర్భ నీటిమట్టం తగ్గిపోయిందని, దీంతో నీటి కొరత ఏర్పడిందని అన్నారు. నీటి సమస్యలు ఉన్నట్లయితే తనతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే విద్య సంవత్సరానికి కొత్త పాఠశాలలన్నింటిలో ఏ సమస్య ఉన్నా వాటిని పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తానని చెప్పిన హామీల్లో ఒకటైన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని 48 గంటల్లోనే ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని పేర్కొన్నారు. కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని, ఆర్టీసీ బస్టాండ్లను నవీకరిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండల కేంద్రంలో రూ.5.9 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేసుకున్నట్లు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలో డిసెంబర్ నెలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ధరణి పోర్టల్ కు సంబంధించి దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, జడ్పిటిసి రవీందర్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

# కంఠాత్మకూర్ వాగుపై ఫోర్‌లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి శంకుస్థాపన

**నడికూడ, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** కంఠాత్మకూర్ వాగుపై రూ.10 కోట్లతో ఫోర్ లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గురువారం పరకాల ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ పరకాల రెండు జాతీయ రహదారులు కలుపుతూ వెళ్ళే రోడ్ కంఠాత్మకూర్ వద్ద గల వాగు వల్ల వర్షా కాలంలో రవాణ వ్యవస్థ దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని గత10సంవత్సరాల క్రితం నుండి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం 7కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎం ఎల్ ఏ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం కూడా చేయలేదని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరకాల ప్రాంత అభివృద్ధిని కోసం కంఠాత్మకూర్



వాగుపై రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాగుపై ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి అవసరమని గుర్తించి అధికారులతో చర్చించి అందుకు అవసరమయ్యే నిధులు రూ.10 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంజూరి కోరుతూ విజ్ఞప్తి చేయడం జరిగినదని వెంటనే వారు మంజూరి ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు త్వరలో పనులు ప్రారంభించాలని అధికారును ఆదేశించామని ఆయన అన్నారు.ఇక్కడ బ్రిడ్జి లేక అనేకమంది ప్రమాదాలకు గురైనారని మా చిరకాల కోరిక నెరవేరనున్నదని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకుని వచ్చి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కంఠాత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# వాహనాల రిజిస్ట్రేషన్ మార్క్ టీఎస్ నుండి టీజీకి మార్పు

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పీసీడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు వాహనాల రిజిస్ట్రేషన్లకు టీఎస్ కు బదులుగా టీజీ అనే పదాన్ని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జూన్ 2 ఆవిర్భావ తేదీన కేంద్ర ప్రభుత్వం వాహనాలకు టీజీ అని గెజిట్ ఇచ్చిందని అన్నారు. ఐఏఎస్ అధికారుల ఐడి కార్డులు గాని, ఇతరత్రా కేంద్రం గుర్తించిన ప్రతి అంశానికి సంబంధించి టీజీ అని ఉంటుందన్నారు. ఒక రవాణా శాఖకు మాత్రం ఏ ఉద్దేశమో కానీ ప్రభుత్వం ఆనాడు 17 రోజుల తదుపరి తిరిగి ప్రభుత్వం నుంచి మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి టీఎస్ గా మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాబినెట్ తీర్మానం మేరకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి రాష్ట్ర ప్రభుత్వం తరపున క్యాబినెట్, శాసనసభ తీర్మానాలను అందజేసినట్లు తెలిపారు. దానికి అనుగుణంగా





కేంద్రం నుండి అనుమతులు వచ్చాయన్నారు. టీఎస్ కు బదులుగా టీజీగా అనుమతిస్తూ.. కేంద్రం గెజిట్ ను గురువారం జారీ చేసిందన్నారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత నుండి, శుక్రవారం నుండి రిజర్వేషన్ అయ్యే ప్రతి వాహనానికి టీజీ పేరుమీద అవుతాయన్నారు. ఇదొక మార్పు అని, ప్రజల ఆకాంక్ష లకు ప్రతీక అని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని, ఇది పార్టీ నిర్ణయం కాదన్నారు. ఈ నిర్ణయం వ్యక్తిగతంగా తీసుకున్నది కాదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన టీజీ అనే పదం ఉన్నప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత టీఎస్ గా మార్చబడిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆత్మగౌరవం మేరకు టీజీ అనే పదాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రవాణా శాఖ తరఫున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతికంగా చారిత్రకంగా తెలంగాణ సామాజిక భావనలను గౌరవించాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తుందన్నారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా , వెంకట్ రెడ్డి, డిటిసి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ సీటు కడియం కావ్య అభ్యర్థిత్వం పట్ల, బిఆర్ఎస్ ఉద్యమ నేతల మండిపాటు..!

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 14 (పిసిడబ్ల్యు న్యూస్):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరంగల్ లోకసభ స్థానానికి అభ్యర్థిగా కడియం కావ్య ను ప్రకటించిన నేపథ్యంలో, గురువారం సుబేదారిలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓనేత స్వగృహంలో లోకసభ బిఆర్ఎస్ ఆశావాహ అభ్యర్థులు, ఉద్యమ నేతలందరు భేటి అయ్యారు. భేటి అయ్యిన వారిలో మాజీ కార్పోరేటర్‌లు, బిఆర్ఎస్ రాష్ట్ర నేతలు, చింతల యాదగిరి, బోడ డిన్న, జోరిక రమేష్, బండి రజినికుమార్, బొల్లికొండ వీరేందర్ బిఆర్ఎస్ నేతలు బుద్దే వెంకన్న, పొలపల్లి రామ్మూర్తి వున్నారు.నిన్న హైద్రాబాద్ లో నిర్వహించిన సమావేశానికి కడియం శ్రీహరి మమ్ములను ఆహ్వానించకుండా అవమానించడాని, నిన్నటి సమావేశంలో ఉద్యమ కారుల ప్రస్తావన కొంత మంది నేతలు తీసుకొచ్చి ఎంపి సీటు కేటాయించాలని కోరారని, కానీ కెసిఆర్ కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని వాపోయారు. కడియం శ్రీహరి కుట్రలకు డా,తాటికొండ రాజయ్య, అరూరి రమేష్ లు బలి అయ్యారని, వారు పార్టీ ఒకరు వెళ్లిపోయారని, మరొకరు వెళ్లిపోతున్నారని, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ని కూడా కడియం బలి చేశాడని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ పునరా లోచించాలి లేకపోతే ఈ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ ఉనికి కష్టమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని, ఉద్యమంలో కానీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని కడియం కావ్యకు ఎలా ఇస్తారని అన్నారు. ఒకే కుటుంబానికి రెండు పదవులు ఎలా ఇస్తారని, లోకసభ సెగ్మెంట్ పరిధిలో వెయ్యి ఓట్లు లేని బైండ్ల సామాజిక వర్గానికి టికెట్ కేటాయించడం మాల,మాదిగలను కెసిఆర్ అవమానించారని, దళితుడిగా చెలామణి అవుతున్న కడియం శ్రీహరి దళిత జాతికి ఒరుగబెట్టింది ఏమి లేదని, తన కూతురి కోసం బ్లాక్ మెయిల్ చేసి టికెట్ ఇప్పించుకున్నాడని అన్నారు. అస్సలు కడియం కావ్య ఎస్సీ కాదు, పొరుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిని మతంతరా వివాహమాడిందని, కావ్య ఎస్సీ కాదు అని అన్నారు, ఎస్సీ రిజర్వుడ్ అయిన వరంగల్ లోకసభ సీటును



నిజమైన ఎస్సీ నాయకుడికి ఇవ్వాలని అన్నారు. కడియం శ్రీహరి ద్వితీయ శ్రేణి నాయకత్వన్నీ ఈ జిల్లాలో ఎదుగకుండా చేసిన దళిత దొర అని అన్నారు, రెండు, మూడు రోజుల్లో మా కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.